# చరిత్ర పురుషుడు యేసు, ప్రజలు విశ్వసించే యేసు ఒక్కడేనా? కార్యక్రమం 1.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** చరిత్ర పురుషుడు యేసును గురించిన చర్చ నేడు ప్రజలలోను, విద్యాలయాలలోను ఓకే ముఖ్యాంశంగా మారి, Time, News Week, U. S. News & World Report వంటి అనేక మాగజైన్లలో ప్రముఖంగా ఈ చర్చలు ముద్రించబడుతున్నాయి. అంతేకాక, 'Media Jesus Seminar' అనబడే ఒక స్వేచ్ఛా వాదుల బృందం ప్రచురిస్తున్న అనవసరమైన సంగతులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నది. క్రొత్త నిబంధన పండితులలో ఈ బృందానికి చెందిన స్వేచ్ఛా వాదులు చాలా తక్కువగా ఉన్నారు.

చరిత్ర పురుషుడైన యేసుకు సంబందించిన చిక్కు ప్రశ్నలను ఈ రోజు లోతుగా పరిశీలించి మాత పక్షపాతం లేని ఆధారాలలోను, క్రొత్త నిబంధనకు సంబంధించిన ఆధారాలలోను చరిత్ర పురుషుడు యేసు, క్రైస్తవులు విశ్వసిస్తున్న యేసు అని నిరూపించే అనేక చరిత్ర సత్యాలను ఈ కార్యక్రమంలో వివరించబోతున్నాము.

ఈనాటి మన అతిధి ప్రపంచ ప్రఖ్యాత వేదాంతి 'హిస్టోరికల్ జీసస్' పుస్తక రచయిత డా. గేరి హెబర్ మాస్. ఈయన మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నుండి Ph.D అందుకున్నారు. ఆక్స్ఫర్డ్, ఇంగ్లాండు, ఇమ్మానుయేలు కళాశాల నుండి రెండవ డాక్టరేట్ అందుకున్నారు. డా. హెబర్ మాస్, లిబర్టీ విశ్వవిద్యాలయము లోని ఫిలాసఫీ మరియు థియోలాజీ శాఖకు ఛైర్మన్ గా ఉన్నారు. యేసు క్రీస్తు జీవితాన్ని గురించి ఈయన వ్రాసిన వందకు మించిన వ్యాసాలు ప్రముఖ పండిత జర్నళ్లలో ప్రచురితమైనాయి.

నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో ఏకీభవించండి. పురాతన చరిత్ర పురుషుడు యేసు జీవితాన్ని కూడా ఎందుకు అమితంగా పరిశీలించారో తెలుసుకోండి.

++++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. Time, News Week, U. S. News and World Report లాంటి ప్రముఖ మ్యాగజైన్ లలో యేసును గురించి వచ్చిన వ్యాసాలను మీరు చదివినట్లయితే, క్రైస్తవ్యం సత్యమనే వాదం విమర్శకులకు గురుతున్నదని గ్రహించగలం. Jesus Seminar అనబడే స్వేచ్ఛా వాద సంస్థలోని పండితులు

తాము కనుగున్న సంగతులను ప్రచురిస్తూ, "దేవుడు మరణించాడు. యేసు క్రీస్తు దేవుడని ఇకపైన తలంచడం సరైన పని కాదు. యేసు క్రీస్తు మృతులలోనుండి లేవలేదు. క్రైస్తవ్యాన్ని విస్తరింప చేసేందుకు క్రొత్త నిబంధన ప్రక్షపాత విధానంలో వ్రాయబడింది." అనగా, నీవు క్రైస్తవుడపై యేసు క్రీస్తు దేవుడని నమ్ముతున్నట్లైతే, సువార్తలలో వ్రాయబడిన సంగతులని ఆయన చెప్పాడని, సిలువ పైన మరణించి తిరిగి లేచాడని నమ్మితే, మీ విశ్వాసం నమ్మదగినది కాదని మీ విశ్వాసాన్ని ధృవీకరించే చరిత్ర ఆధారాలు లేవని వారంటున్నారు. ఇలాంటి మాటలు పూర్తిగా తప్పు అని మీరు గ్రహించాలి.

నేటి మన అతిది డా. గేరి హెబెర్ మాస్. రెండు డాక్టరేటులను పొందిన ఈయన యేసు క్రీస్తు జీవితముపై వందకు మించిన పండిత వ్యాసములను వ్రాసారు. Jesus Seminar సంస్థ యొక్క అభిప్రాయములు గురించి బైబిలు పండితులు ఏమనుకుంటున్నారని నేనడిగాను. ఆయన జవాబును వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** ఈ పండితులు ఉంత్తమ స్థాయి బైబిలు పండితులు కారు షుమారైన పండితులు కూడా కాదు. ఇప్పుడు ఆ సత్యాలను గురించి చెబుతున్నాను. మనం యేసును గురించిన చరిత్రను పరిశీలిస్తే యేసును గురించి అనేక విషయాలను తెలుసుకోగలమని అనుకుంటున్నాను. యేసు పుట్టుకను గురించిన అనేక సంగతులు, ఆయన జీవితం, ఆయన బోధలు, ఆయన మరణం, తీర్పు సమస్తం, సమాధి, ముఖ్యముగా పునరుత్తానం తరువాత కనబడుట, ఆయన దైవత్వాన్ని గురించి కూడా అధిక సమాచారం ఉన్నది. ఈ వివరాల్ని క్రొత్త నిబంధనలోని ఇతర పుస్తకములలోను చూడవచ్చును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** Jesus Seminar సంస్థ ప్రచురించిన నిరాధారమైన సంగతులతో ఒకటి, పారంపర్యముగా యేసు దేవుడని నమ్ముతున్న క్రైస్తవులకు దాన్ని నిరూపించే చరిత్ర ఆధారాలు లేవు. ఐతే ఆ మాట అబద్ధం. యేసును గురించిన వివిధ సత్యాలను తెలిపే ఆధారాలను డా. హెబెర్ మాస్ వివరిస్తాడు వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** చూడండి, ఈ సత్యాలకు సంబంధించినంత వరకు క్రొత్త నిబంధన ఆది నుండే కాక నిరంతరం యేసు చారిత్రక పురుషుడని నిరూపిస్తూనే ఉన్నది. దీన్ని గురించి తర్వాత మరిన్ని సంగతులను తెలుపుతాను. క్రొత్త నిబంధన సత్యాలను ప్రారంభం నుండి, పరిశీలించుకుంటూ పోవాలి - ఇది నమ్మదగినదనే అంశాన్ని మాత్రమే కాదు

ఐతే మనం క్రొత్త నిబంధనకు వెలుపల కూడా క్రైస్తవేత్తరులు కొందరు చెబుతున్న అంశాలను పరిశీలించాలి. క్రొత్త నిబంధనకు బైట ఒకటిన్నర డజను క్రైస్తవేత్తర ఆధారాలను గమనించాలి. పురావస్తు శాస్త్రం కొన్ని

సంగతులను తెలుపు తున్నది. వీటన్నిటినీ కలిపిచూస్తే, యేసును గురించి మొదటి శతాబ్దములో ఆయన జీవితాన్ని గురించి అధిక సమాచారం లభిస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఐతే క్రొత్త నిబంధన గ్రంధాలు యేసు యొక్క చారిత్రాత్మక అంశాలు కావని ఆయన్ను గురించిన వేదాంత పరమైన సంగతులేనని Jesus Seminar సంస్థ పండితులు అన్నారు. ఇతర చరిత్ర పుస్తకాలలో కూడా వేదాంతపు ఆలోచనలున్నాయని ఐతే చరిత్రంశములను వివరిస్తున్నందున అవి నిరాకరించబడలేదని డా. హెబెర్ మాస్ చెబుతున్నాడు ఎందుకని? వివరించండి.

**డా. గేరి హెబెర్మాస్:** క్రొత్త నిబంధన రచయితలు వేదాంత పండితులైనందు వలన, చరిత్రను దానిలో వ్రాయలేదనే వాదనలో ఉన్న సమస్య ఏమిటంటే, ఆ కాలపు చరిత్రకారులు గ్రీకు బాషా చరిత్రకారులు అటువంటి చరిత్ర అంశములు లేవని చెబుతున్నారు. ఆ కాలపు రచయితలు కేవలము చరిత్రనే రాసేవారు కాదంటున్నారు. నిజమేమంటే, మీరు టాకీటస్ ను సుయెటోనియాస్ గ్రంధాలను, ప్లిన్ని పుస్తాకాలను, ఇతర గ్రంధాలను గమనిస్తే, ఈ రోమను చరిత్రకారులు శకునాలను, అద్భుత కథలను కల్పితాలను తమ చరిత్రలో కలుపుతారనే పేరు తెచ్చుకున్నారు. టాకీటస్ రోమను రాజవంశం పట్ల పక్షపాతం కలిగినవాడు సుయెటోనియాస్, కైసరు మరణాలను గురించి ముందే తెలిపిన శకునాలను గురించి పుస్తకాలలో వ్రాశాడు. కనుక రాజులు మాటపై నిలిచేవారు కాదు. చరిత్రకారులు వీరిని గురించి ఏమన్నారు? వారు అది వేరే విషయమన్నారు. వీరు చరిత్రకారులు, వీరు వేదాంత విషయాలను మాట్లాడారు ఐతే వేదాంతము దీనిలో ఉన్నది.

ఒక వేళ మనం, క్రొత్త నిబంధన వేదాంత పరంగా అనేక సంగతులను చూపుతున్నాడని అన్నామనుకోండి ఐతే, దీనివలన చరిత్రంశాల్ని వారు రాయకూడదని చెప్పేందుకు వీల్లేదు. క్రొత్త నిబంధనలో అనేక చరిత్రంశాలు వ్రాయబడ్డాయి. ఈ సంగతిని నేడు లోకంలో పలువురు పండితులు గుర్తించారని అనుకుంటున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** తర్వాత, మత్తయి, మార్కు, లూకా, యోహానులు ఆయా పుస్తకాలను వ్రాయలేదని Jesus Seminar పండితులు చెబుతున్నారు. అంతేకాక సువార్తలలో యేసు పలికినట్లుగా చెప్పబడుతున్న మాటలలో కేవలము 18 శాతం మాటలు మాత్రమే యేసు పలికినవని jesus Seminar పండితులు అంటున్నారు. దీని సంగతేమిటి? డా. హెబెర్ మాస్ వివరిస్తున్నాడు మొదటి విషయము, సాంప్రదాయక రచయితలయిన మత్తయి, మార్కు, లూకా, యోహానులకు మద్దతునివ్వవచ్చు. రెండవ విషయము, సువార్తలలోని కొన్ని భాగములు చరిత్ర పరముగా వాస్తవాలేనని నేటి విమర్శక పండితులు

అంగీకరించారు. మూడవ విషయము, వీరు అంగీకరించిన సాక్ష్యాన్ని తీసుకుని సంప్రదాయ క్రైస్తవ విశ్వాసాలకు మీరు మద్దతునివ్వగలరు. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** సువార్తలను ఎవరు వ్రాసారని విషయములో మూడు సంగతులను చెబుతున్నాను. మొదటిది, సంప్రదాయ రచయితలు మత్తయి, మార్కు, లూకా, యోహానులే వీటిని వ్రాసారని మనం బల్లగుద్ది చెప్పగలము. ఉదాహరణకు ఆధునిక మత సమర్ధన వాదులలో ఒకరైన ఆర్. టి. ఫ్రాన్స్, ఈ సాంప్రదాయక రచయితల విషయములో మనం చేస్తున్నట్లుగా ఈ పుస్తకాలలోని సంగతులు చరిత్రంశాలేనని మనం చెప్పగలం. ఇది యేసు క్రీస్తును గురించి పురాతన కాలంలో నుండే వస్తున్నటువంటి కథలు. కనుక, మనకు లభించిన అంత పురాతన చరిత్రంశాలుగా వీటికి తగిన మర్యాదనివాల్సిందే.

మూడవ సంగతి చెబుతున్నాను. ఇక్కడ సాంప్రదాయక రచయితలున్నారు. కొందరికీ మాట నచ్చకపోతే, యేసు జీవితాన్ని మొత్తంగా చూపించే అతి పురాతన గ్రంథాలు మనకున్నాయి. మూడవది, ఆదికాలం నుండి వివరించే మత సమర్ధన వాదిని నేనిష్టపడతాను. అందువలన ఇవన్నీ చరిత్ర గ్రంధాలేనని, వీటిలో ఉన్నదంతా నిజమని నేను చెప్పబోవడం లేదు. నేను సమాచారపు ముక్కల్ని తీసుకుంటాను. పౌలు వచ్చిన తరువాత సువార్త వెలుపలికి వెళ్లిందని విమర్శకులు భావిస్తున్నారని విద్యార్థులకు చెబుతుంటాను. క్రైస్తవునికి పౌలు మరియు సువార్తలే లేఖనం. ఐతే, వారు మనకు పౌలు నిస్తుండగా, తీసుకుని మన వాదాన్ని సిద్ధపర్చుకోవచ్చు. కొన్ని సత్యాలను మాత్రం తీసుకుని వాటి చుట్టూ ఉన్న సమాచారాన్ని బట్టి, ఈ కొద్ది వాస్తవాల ఆధారంగా మనం బలమైన వాదాన్ని సమర్పించగలమని తెలియచేయగలం.

పౌలు వ్రాసిన అనేక పుస్తకాలలో విస్తారమైన చరిత్ర అంశాలున్నాయని అందరూ అంగీకరిస్తున్నారు. ఒకటి లేక రెండు ఉదాహరణలు ఇస్తున్నాను. బ్రిటీష్ ప్రొఫెసర్ జి. ఎ. వెల్స్, యేసు క్రీస్తు ఈ లోకంలో పుట్టనే లేదని, జీవించనే లేదని వాదిస్తూ అనేక పుస్తకాలను రచించాడు. ఐనప్పటికీ పౌలు రచనల్లో ఎనిమిది వాస్తవమైనవని జి. ఎ. వెల్స్ అంగీకరించాడు. ఐతే పదమూడు పుస్తకాలు సత్యాలుగా ఉండాలని ఆశించే క్రైస్తవునికి తృప్తి కలుగలేదు. ఐతే అతడు మనకు ఇవ్వని దానినిబట్టి కోపగించుకోకుండా, అతడిచ్చిన దానిని తీసుకుందాం. ఆ ఎనిమిదిలో మన ముఖ్యమైన సిద్ధాంత గ్రంధాలున్నాయి. రోమా పత్రిక, ఒకటి, రెండు కొరింథీయులకు, గలతీ, ఫిలిప్పీ, వీటన్నిటినీ ఇచ్చాడు కనుక పౌలును అంగీకరించాడు. యేసు క్రీస్తు ఈ లోకంలో పుట్టనేలేదని వాదించే జి. ఎ. వెల్స్ విషయంలో కూడా యేసు క్రీస్తు పునరుత్థానాన్ని, సువార్తల స్వభావాన్ని గురించి మాట్లాడేప్పుడు అపొస్తలుడు పౌలును ఉపయోగించుకుందాం. మొదటి కొరింథీ పత్రిక 15 అధ్యాయాన్ని చూద్దాం. గలతీ పత్రిక మొదటి అధ్యాయాన్ని చూద్దాం. ఈ వాక్యభాగాలలో ఏకాభిప్రాయ మున్నది. ఈ కారణాన్ని బట్టి కొత్త నిబంధన సరైన సమాచారాన్నిస్తున్నదని చెప్పగలం. ఇంకను

తగ్గించుటకు వీలుకాని పుస్తకంగానో లేక అతితక్కువ విలువగలదిగానో దీన్ని తలంచినా కూడా యేసును గురించి చెప్పేందుకు అధిక సమాచారమున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అపోస్తలుడు పౌలు క్రీస్తును దేవునిగా మార్చివేశాడని Jesus Seminar సభ్యులంటున్నారు. పౌలు యొక్క యేసు చరిత్ర పురుషుడు యేసుకు పూర్తిగా వ్యత్యాసమున్న వాడన్నారు. అపోస్తలుడు పౌలు, యేసు క్రీస్తును రూపొందించలేదని, అతడు ఇతర అపోస్తలులును యేసు క్రీస్తును ఒకే విధంగా చూసి, అదే సందేశాన్ని ప్రకటించారని నిరూపించే చరిత్ర ఆధారాలేమిటి? వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** విమర్శక పండితులందరు దాదాపు ఏకగ్రీవంగా అంగీకరించే మూల సిద్ధాంతంలోని ఒక ముఖ్యమైన అంశం మొదటి కొరింధీ 15 వ అధ్యాయంలో ఉన్నది పౌలు మొదటి రెండు వచనాలలో నేను మీ వద్దకు వచ్చానని చెప్పాడు. నేను మీకు సువార్త ప్రకటించాను. పౌలు నేరుగా కొరింధీయుల వద్దకే వెళ్లి సువార్త ప్రకటించాడు. ఇది క్రీ. శ. 51 లో జరిగింది. నేను స్వయంగా వచ్చి సువార్తను మీకు ప్రకటించాను. మీరు విశ్వసిస్తే రక్షణ పొందుతారని అన్నాడు. సువార్తను నమ్మకుంటే రక్షణ పొందవన్నాడు.

ఆ తరువాత సువార్త అనగా ఏమిటని చెబుతున్నాడు. మూడవ వచనం నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను. ఆయన కేఫాకును, తరువాత పండ్రెండుగురికిని కనబడెను." క్రీస్తు ప్రత్యేక్షమైన మరికొన్ని సంఘటనలను చెప్పాడు. అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను అంటున్నాడు.

కనుక క్రొత్త నిబంధనలో, సువార్త స్వభావాన్ని స్పష్టంగా మనకు తెలుపుతున్న కాదనలలో ఇది కూడా ఒకటి. ఐతే దీన్నెందుకు ఖశ్చితంగా తీసుకోవాలి. మొదటిగా, అపోస్తలుడు పౌలు రాశాడని ఆపండితులందరు తలుస్తున్న పుస్తకంలో ఇది ఉన్నది. ఎందుకని? ఒక పండితుడు అన్నట్లుగా అంతర్గత, మరియు బాహ్య సాక్ష్యాధారాలు అమితబలంగా ఉన్నందున, నిజంగా పౌలు దీనిని రాశాడా అని మనం చర్చించాల్సిన పనిలేదు. ఉదాహరణకు చూడండి క్రీ. శ. 100 కి 100 కు కొంచం ముందు క్లెమెంట్, క్రీ. శ 95, వందకు కొంచం తరువాత పోలికర్ప్ దాదాపు క్రీ. శ. 107, ఇగ్నేషియసు క్రీ. శ 110 లో - ఈ ముగ్గురు రచయితలు, తొమ్మిది చిన్న పత్రికల్ని రాశారు. అపోస్తలుడు పౌలె ఈ పత్రికను రాశాడని ఇంతమంది చెబుతున్నందు వలన మనం ఒప్పుకోవలసిందే.

నాస్తికులతో కలిపి పలువురు అంగీకరిస్తున్న కారణాల్లో ఇదొకటి - పౌలు తాను సమాధిలోంచి లేచిన క్రీస్తును చూశానని నమ్మాడు. కనుక, క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొంది, సమాధి చేయబడి మరలా

మూడవ దినమున లేచాడన్నప్పుడు ఈ కారణాన్ని బట్టి మనం దాన్ని నమ్మాలి. సమాధి లోంచి లేచిన యేసును పౌలు కనీసం దర్శనంలో నైనా చూచాడని ప్రపంచమంతా అంగీకరిస్తున్నది కనుక ఈ నమ్మకం వలన పెద్ద వ్యత్యాసం ఏర్పడింది. కనుక క్రైస్తవ్యపు ప్రారంభ దశలోనే అక్కడ ఉన్న వ్యక్తితో అపొస్తలులును గురించి తెలిసి, వారి బోధనే తిరిగి ప్రకటిస్తున్న వ్యక్తితో వ్యవహరిస్తున్నాం మొదటి కొరింథీ 15:11 లో నేనైననేమి వారైననేమి, ఎవరు బోధించిన ఎలాంటి వ్యత్యాసం లేదని చెబుతున్నాడు . అందరం ఒకే సువార్తను బోధిస్తున్నాము. పౌలు తీసుకున్న జాగ్రత్తను గురించి గలతీ 1:2 లో వ్రాయబడి యున్నది. అపోస్తలులు బోధించే సువార్త కూడా ఇదేనని ప్రజలకు తెలిపేందుకు అతడు ఎంతో జాగ్రత్త తీసుకున్నాడు.

C. H. డోడ్ ఈ మాటను చెప్పాడు. పౌలు సువార్తలో చెప్పిన సంగతులు యేసు బోధకు చాలా దగ్గరగా ఉన్నాయని అన్నాడు. అది ప్రధాన నదికి చాలా దగ్గరగా ఉన్న పిల్ల కాలువ. ఎవరైనా దీనికి వ్యతిరేకంగా వాదించదలిస్తే తమ వాదన ఎందుకు సరియైనదో వివరించే బాధ్యతను తీసుకోవాలని అన్నాడు. పౌలు ఈ వివరాలను నది ముఖ్య ద్వారము వద్దనే మనకు తెలిపాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** గుర్తించుకోండి, యేసు క్రీస్తు జీవితం, మరణం పునరుత్తనాలకు చరిత్ర పరంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని Jesus Seminar సంస్థవారు చెబుతున్నారు. ఐతే వారి అభిప్రాయం తప్పు. విమర్శ పండితులందరు అంగీకరించిన, మొదటి కొరింథీ 15 అధ్యాయములోని ఈ మాటలు మనల్ని మరలా యేసు వద్దకు తీసుకు వెళ్తాయి. ఈ కాలపట్టికను చూడండి. క్రీ. శ 30 లో యేసు మరణించాడు. కొద్దీ సంవత్సరాల తర్వాత, పేతురు యాకోబు ఇతర అపోస్తలులు యేసు పునరుత్తనాన్ని గురించి, దైవత్వాన్ని గురించి ప్రకటించారు. క్రీ. శ. 32 లో పౌలు దమస్కు మార్గములో యేసును కనుగుని మారుమనస్సు పొంది క్రీస్తు నందు విశ్వాసి అయ్యాడు. క్రీ. శ. 35 లో పౌలు అపోస్తలుడు పేతురును, యాకోబును, ఇతర అపోస్తలులను కలుసుకుని వీరందరూ యేసు జీవితం మరణం పునరుత్తానాన్ని గురించి ప్రకటించిన సత్యము తన భోధలతో అనుగుణ్యంగా ఉన్నావా లేదా అని చూడడానికి యెరూషలేము వెళ్ళాడు. వారు ఔనన్నారు.

తరువాత క్రీ. శ. 51 పౌలు కొరింథీ పట్టణంలోని ప్రజలకు సువార్తను బోధించగా అనేకులు క్రీస్తును విశ్వసించారు. క్రీ. శ. 55 లో పౌలు యేసును గురించి తాను అపోస్తలుల వద్ద తెలుసుకున్న సత్యాలను తనకే స్వయంగా తెలిసిన సత్యాలను, మొదటి కొరింథీయులకు పత్రికలో తెలిపాడు. దీనినిబట్టి, పౌలు క్రీస్తు దైవత్వాన్ని ఊహించి వ్రాయలేదని, పేతురు, యాకోబులు బోధించిన సత్యాలతో అతడు అంగీకరిస్తున్నాడని గ్రహించగలం. అంతేకాక, పౌలు రంగంలోకి రావడానికి చాలా కాలం ముందునుండే పేతురు యాకోబు క్రీస్తును గురించిన సందేశాన్ని ప్రకటిస్తున్నారు. కనుక పౌలు యేసు గురించి కల్పించి వ్రాయలేదు. యేసు గురించి

బలమైన పునాదులను వేసిన ఈ చరిత్ర సత్యాలను ఎందుకు నిరాకరించకూడదో డా. హెబెర్ మాస్ చెబుతారు వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** చరిత్ర పరంగా ఇదెందుకు ముఖ్యమైనదో చెబుతాను. యేసు క్రీస్తు ఈ లోకంలో జీవించనే లేదంటున్న జి. ఎ. వెల్స్, మైకెలు మర్టినులు కూడా మొదటి కొరింథీ, 15 వ అధ్యాయం వాస్తవమేనని అంగీకరించారు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను,తిరిగి లేచెను.

దీనికెందుకు ప్రాధాన్యత నివ్వాలి? కాలపట్టికలో ఇదేలాగుంటుందో చూద్దాం. నా చేతుల మధ్య ఇరవై ఐదు సంవత్సరములను ఊహించుకోండి. క్రీ. శ. 30 దశకం యేసు సిలువ క్రీ. శ . 55 నుండి 57 మొదటి కొరింథీ పత్రిక రచన. మీరు స్వేచ్ఛా వాదులైనా, ఛాందస వాదులైనా, దీనివలన మీకేమీ వ్యత్యాసం ఉండదు. ఈ తేదీలకు మధ్య ఒకటి, రెండేళ్ల వ్యత్యాసమే ఉంటుంది. పౌలు దీన్ని 57 లో వ్రాసాడు. నేను మీ వద్దకు వచ్చినప్పుడు ఈ సువార్తను ప్రకటించానని అన్నాడు. ఎప్పుడు ప్రకటించాడు? దాదాపు 51 లో గమనించండి, 30 నుండి 51 వచ్చి, ఇరవై ఐదేళ్ల అంతరాన్ని తగ్గించివేశాం.

తర్వాత, నాకియ్యబడిన ఉపదేశాన్ని మీకు అప్పగించుచున్నాను. ఐతే, ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న ఏమిటనగా, ఈ ఉపదేశాన్ని అపోస్తలుడైన పౌలు ఎప్పుడు ఎవరి వద్ద నుండి అందుకున్నాడు? దీనిలో ఐదు సంగతులు ఉన్నాయి. గ్రంథం, నోటితో చెప్పిన సాక్ష్యం. యేసు క్రీస్తు సిలువ, మరొక రెండున్నాయి. ఎవరి వద్దనుండి, ఎప్పుడు, అందుకున్నాడు? అతడికంటే ముందుగానే ఎవరి వద్ద ఆ సందేశమున్నది.

సరే, పండితులు, సువార్తిక విమర్శకులు కాదు, ఈ ప్రశ్నకు జవాబు నిచ్చేవారు సాధారణంగా ఇలా చెబుతుంటారు. పౌలు ఈ సందేశాన్ని క్రీ. శ. 35 లో పేతురు నుండి యేసు క్రీస్తు సోదరుడు యాకోబు వద్ద నుండి అందుకున్నాడు. ఏవిధంగా?

క్రీస్తు 30 లో సిలువవేయబడితే, ఒకటి రెండేళ్ల తర్వాత తాను యేసును చూశానని పౌలు నమ్మాడు. గలతీ మొదటి అధ్యాయంలో చెప్పాడు. దీన్ని పౌలు వ్రాసిన ప్రామాణిక గ్రంథంగా తీసుకుందాం. మూడేళ్లు సువార్తను ప్రకటించి దమస్కుకు తిరిగి వచ్చి, మరల యెరూషలేముకు వెళ్ళాడు. మూడు మరియు రెండు ఐదేళ్లు ఆ తర్వాత ఏడాదికి రక్షణ పొందితే, ఒకటి మరియు మూడు నాలుగు సంవత్సరాలు, ఐతే ముప్పై ఐదనేది గుండ్రని సంఖ్య. సిలువ శిక్ష 30 లో జరిగింది. ఈ పుస్తకం 57 లో వ్రాయబడింది. దీన్ని గురించి 51 లో చెప్పాడు. 35 లో యెరూషలేముకు వచ్చానన్నాడు. పేతురుతోను, యేసు సహోదరుడు యాకోబుతోను పదునయిదు దినములు ఉన్నానన్నాడు.

ఇక్కడ చక్కని గ్రీకు పాదమున్నది. తెలుగులో కేఫాను పరిచయం చేసుకోవాలని యెరూషలేముకు వచ్చానని ఉన్నది. గ్రీకు పదం హిస్టోరియో, మూల పదం హిస్టార్ - హి-స్టో-ర్ దీనినే తర్జుమా చేసినప్పుడు, ఇది మన చరిత్ర అనే పదానికి మూల పదం. క్రొత్త నిబంధనకు వెలుపలి గ్రంధాలలో కూడా ఈ పదాన్ని వాడారు. గ్రీకు భాషలో నదిని గురించిన వివరాల్ని తెలిపే సమయంలో ఈ పదాన్ని సాధారణముగా వాడేవారు. నేను నది మ్యాప్ గీస్తే మొదట ఏం చేస్తాను? నది ఎటు మలుపు తిరుగుతుందో చూపిస్తాను . ఎక్కడ రాళ్ళపైన దూకుతున్నది? లోతు తక్కువ స్థలాలు, బోటును క్షేమంగా ఆ ఒడ్డుకు తీసుకెళ్లగల స్థలాలు లోతైన స్థలాలు, మలుపులు, బండలు, చెట్లు, సమస్తం హిస్టోర్ అనగా ఇదే.

గలతీ 1:18. లోని ఆ మాటను గురించిన వ్యాసాలలో అధిక అధికార మతమని చెప్పబడుతున్న ఒక వ్యాసం, "పౌలు పరిశోధక రిపోర్టర్ పాత్రను పోషించాడన్నది. మరి, అతడు క్రీ. శ. 35 లో యెరూషలేముకు వెళ్లి, పేతురును, యేసు సహోదరుడు యాకోబును కలిసి పరిశోధక రిపోర్టర్ గా పనిచేస్తే, ఇక్కడ మనకొక సంగతి తెలియాలి. వాళ్ళు దేన్ని గురించి మాట్లాడుకున్నారు? సాహిత్య విమర్శ యొక్క పాత ఆచారం మనకు తెలుసు". వాక్య భాగపు ముందు, వెనుకలను గమనింస్తాం. ఈ వాక్య భాగానికి ముందు వెనుకాల నున్న వచనాలు పౌలు సువార్త స్వభావాన్ని గురించి చర్చించాడంటున్నాయి.

ఒకవేళ మీరు, అతడు సువార్త స్వభావాన్ని గురించి కాక మరి దేన్ని గురించి మాట్లాడతాడని అడగొచ్చు. అదనపు శ్రమ తీసుకున్నాడు. యెరోషలేముకు వచ్చాడు. ప్రధాన అపోస్తలుణ్ణి కలిశాడు. యేసు సోదరుడిని కలిశాడు. అతడు మొదట యేమని అడిగి ఉంటాడు? మామూలుగానైతే పౌలు సువార్తను గురించి అడిగి ఉండాలి. ఐతే, అది పూర్వోత్తవ సంబంధం. పౌలు ఇక్కడేం సేవ జరుగుతున్నదో చెప్ప మన్నాడు.

ఇక్కడ రెండవ అధ్యాయంలో, అతడు పద్నాలుగేళ్ల తర్వాత వచ్చినపుడు, సువార్త వ్యర్థమై పోయిందేమో చూసేందుకు వచ్చానని వ్రాస్తున్నాడు. రెండవ వచనం గలతీ 2:2 "నా ప్రయాస వ్యర్థమవునేమో, లేక వ్యర్థమైపోయినదేమో"

తమలో పాలివాడయ్యేందుకు సూచనగా అపోస్తలులు తమ కుడి చేతినిస్తారని పౌలు ఎదురు చూస్తున్నాడు. యేసు, నిన్ను దమస్కు మార్గంలో పిలిచాడు. అన్యులకివ్వమని ఆయన ఇచ్చిన సువార్తను వారికి బోధించామని చెబుతారని ఆశించాడు. వారు అతనికి ఆ మాటనే చెప్పారు.

సరే, ఇప్పుడు అసలు అంశాన్ని గమనిద్దాము. మొదటి కొరింథీ 57, సువార్త బోధ 51, సిలువ 30 కేవలం ఇరవై సంవత్సరాలే అయింది. ఇది చాలా త్వరితం. ఐతే , పౌలు దానిని పేతురు యాకోబు వద్ద నుండి క్రీ. శ. 35 లో అందుకున్నాడేమో వారు దీనిని పౌలుకు ఇచ్చి ఉన్నట్లయితే ముందే అది వారి వద్ద ఉంది. ఈ సమాచారం మొదటి కొరింథీ పత్రికలో వచ్చినపుడు సంఘటన కాలాన్ని ఎవ్వరూ ఖశ్చితంగా నిర్ణయించలేక

పోయారు. ఎందుకో తెలుసా? ఇప్పటికే సిలువ శిక్ష ముగిసింది. ఐదేళ్ల తర్వాత పౌలుకు ఇది లభించింది. కనుక, పునరుత్థాన ప్రకటనను మొత్తంగా క్రీస్తు సువార్తను ఇది మనకు తెలుపుతున్నది. కనుక, ఇందులో క్రీస్తు దైవత్వం, ఆయన మరణం, పునరుత్తనాలు ఇమిడి ఉన్నాయి. కనుక దీన్ని గురించి వెంటనే ప్రకటించబడుతుంది.

చూడండి, పలువురు సువార్తికులు, "ఔను, మేము దానిని వెంటనే ప్రకటించాము మేము దాన్ని మొదటి కొరింథీలో కనుగున్నాము. ఇరవై ఐదేళ్ల  తర్వాత జరిగినది అంటారు పౌలు దాన్ని ఐదేళ్ల తరువాత అందుకున్నాడని మరొకరి వద్ద అది. దానికి ముందు నుండే ఉన్నాడని చెప్పవచ్చు".

సరే సువార్తను ప్రకటించేవారు ఉపయోగించుకునే ముఖ్యాంశాలు, ముఖ్యముగా, యేసు యొక్క దైవత్వం, మరణం, పునరుత్తనాలు, బలమైన చరిత్ర ఆధారాలతో జతపడి ఉన్నాయి. గలతీ 1, గలతీ 2, మొదటి కొరింథీ లోని ఈ భాగాల్ని విమర్శకులు చూపిస్తున్నారు. దీనిని గురించే నేను మునుపు కూడా మీతో చెప్పాను. మనకు ఈ విషయంలో బలమైన చరిత్రాధారలున్నాయని తెలిపే బైబిలు భాగాలలో ఇవి కొన్ని.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మీరు ఒకవేళ క్రైస్తవేత్తరులైతే క్రైస్తవ్యం ఎలా ప్రారంభమైనది తలుస్తున్నారా? యేసు క్రీస్తు యెరూషలేములో సిలువపైన మరణించడం చూసిన ఆది క్రైస్తవులు ఆయన సజీవునిగా ఉన్నాడని ప్రజల ఎదుట ఇప్పుడు ఎలా ప్రకటించగలరు? మీరొక సంగతి చెప్పాలి. యేసు మృతులలోనుంచి లేచాడనే బలమైన చరిత్రాధారలు ఉన్నవి. వీటిని త్రోసిపుచ్చలేము. వాస్తవాలు కేవలం మాయమైపోవు. యేసు క్రీస్తును విశ్వసించాలని తీర్మానించుకుంటే అనుగుణ్యంగా బలమైన సాక్ష్యాధారాలున్నాయి. డా. హెబెర్ మాస్. వివరిస్తారు.

**డా. గేరి హెబెర్మాస్:** మనకు బలమైన పునాదిలాంటి ఆధారాలున్నాయని కార్యక్రమం ప్రారంభములో నేను ఎందుకు చెప్పానో మీకిప్పుడు బాగా అర్ధమై ఉంటుందనుకుంటున్నాను. ఇప్పుడు క్రైస్తవ్యపు ప్రధాన అంశాలను నేను చర్చిస్తున్నాను. యేసు క్రీస్తు మరణం, సమాధి, ఆయన సజీవునిగా లేవడం, ప్రధాన అపోస్తలుడు పేతురు, యేసు సహోదరుడు, యెరూషలేము సంఘు కాపరియైన యాకోబుతో, పౌలు క్రీ. శ. 35లో కలుసుకున్న సంఘటనను బట్టి మనం దీనికి ఒక కాలాన్ని నిర్ణయించగలుగుతాము. ఇది బలమైన ఆధారం. దీనికి తగిన ఆధారాలు ఎక్కడా కనబడుట లేదని ప్రజలు చెప్పినప్పుడు నాకు నిజంగానే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంటుంది. ఈ సంగతులను గురించి ఎక్కడా మీకు బలమైన చరిత్రాధారలు కనిపించలేదని చెబుతున్న ప్రజల మాటలను మనం పట్టించుకోవాలా అని నేను మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. మొదటి కొరింథీ 15, గలతీ పత్రిక ఒకటి, రెండు అధ్యాయాలలో ఉన్న సమాచారాన్ని వారు పరిశీలిస్తేనే చాలు.

మీకు మరొకసారి గుర్తుచేస్తున్నాను. మనమా చుట్టుపక్కలి సంగతులను గురించి మాట్లాడ్డం లేదు. విశ్వాసపు కేంద్రంలో నుండి మాట్లాడుతున్నాము. దమస్కు మార్గంలో యేసును చూశానని పౌలు చెప్పాడు. అతడు పేతురుతో యాకోబుతో మాట్లాడబోతున్నాడు. పద్నాలుగేళ్ల తరువాత మళ్ళీ వచ్చాడు. ప్రయాస వ్యర్థమయ్యిందా, వ్యర్థమౌతుందా చూడాలన్నాడు. వ్యర్థమవలేదని వారన్నారు. గలతీ రెండులో వారతడిని పరీక్షించారు, వారతన్ని అంగీకరించారు. మొదటి కొరింథీ 15:11 లో నేనైననేమి, వారైననేమి, మేము బోధిస్తున్నాం, మీరు విశ్వసిసించారన్నాడు. అనగా, అతడు కూడా వారిని గమనిస్తున్నాడన్నమాట. అతడు వారి బోధలను అంగీకరించాడు, వారూ అతడిని అంగీకరించారు. అంశమేమంటే, వీరందరూ, ఒకే సువార్తను ప్రకటిస్తున్నారు. దాన్లో క్రీస్తు దైవత్వం, మరణం, పునరుత్తానం అన్నీ ఇమిడి ఉన్నాయి. ఇక్కడ మనం ముఖ్యమైన అంశాన్ని బలమైన పునాదిపై నిరూపిస్తున్నాం.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్:

JAshow.org